## కామెడీ కథ

**మిట్టమధ్యాహ్నం రెండు గంటల వేళ. పిట్టలు కూడా గూడు వీడని ఈ టైంలో ఎక్కడో ఊరవ తల కొన్న స్థలాన్ని చూపించడానికి నన్ను లాక్కొచ్చాడు సుధాకర్. గంటకో బస్సు అది కూడా ఎక్కడో మెయిన్‌రోడ్డు మీద, మూడు కిలోమీటర్ల దూరంలో ఆగితే, ఎ క్కడ్నించీ నడక. ఇప్పుడీ స్థలంలో ఇల్లు కడతాట్ట లోను పెట్టి. అందుకోసం సిటీ ంచి సరంజామా అంతా సర్దేసి ఇక్కడో రూమో, పోర్షనో అద్దెకి తీసుకుని, దగ్గరు పి మరీ కట్టించాలట.**

"ఎక్కడో ఊరవతల ఏడంతస్తు మేడ కట్టి, దాని చుట్టూ సొక్కాత్తూ బృందావన్ గార్డెన్స్ ఏర్పాటు చేసినా, చూసే వాళ్ళెవరూ వుండరు. హాం గా సిటీలోనే ఏ చిన్న ఫ్లాటో కొనుక్కుందామయ్యా" అం ే వినడు.

"నీకేం తెలును కట్టుకున్న ఇ వి సుఖం? ఫ్లాటైతే




కింద నేల మనది కాదు, పైన ర ఫూ మనది గాదూ. ఒకరికి గోడల్ని కూడా మరొకరి పంచుకోవాల్సిందే. సొంత ఫ్లాట్‌కన్నా అద్దె కొంప న ం. ఎవరితో గొడవొచ్చినా కిమ్మనకుండా సర్దుకుపో ల్సిందే. పైగా ప్రతి నెలా కుడుం బిళ్ళలల్లే వందలకు ందలు మెయింటెనెన్సుకు పొయ్యాలి. ఎందుకొచ్చిన ాధలు? ఇండిపెండెంట్ హౌసయితే మన ఇష్టం వ ్నట్లు కీచులాడుకోవచ్చు. కీచులాట తర్వాత డాబా పై వెన్నెల్లో ఎంచక్కా రొమాన్సు సాగించొచ్చు. ఇంకా న్ని లాభాలో" వీర లెవెల్లో ఉపన్యాసాలు దంచేసరికి ఏం చెయ్యను "నీ ఇష్టం నాయనా" అనక తప్పలేదు ాకు.

మా సొంతం అనబడే కొండరా ్ళ, బండలూ, పిచ్చి చెట్లూ పొదలూ నిండిపోయిన స్థలాన్ని తనివితీరా చూసుకుని. దేపుతే కొలిచీ కొలిచీ. సరిహద్దు రాళ్ళమీద తెల్ల పెయింట్ పూసి. ప్లాట్ నం ు రాసి అమనందానంద కుందకిత హృదయారవిం డై, రగిలే ఎండని కూడా పండు వెన్నెల్లా ఊహించే కుని మీసం క్రింది మూతిని ముత్యైకాలుగా తి తూ మునిముని నవ్వులు నవ్వాడు.

మళ్ళీ మెయిన్‌రోడ్డు దాకా ఉ సొపాలు పడుతూ నడిచి వెళ్తే పొద్దున వున్న హో ల్ కాస్తా ఇప్పుడు మూసేసి వుంది.

"ఇప్పుడేం చేద్దాం?" బేలగా అ ాడు సుధ.

"చేసేదేముంది? పిచ్చి నేను. ఇ ్క నువ్వూ కొరుక్కు తిందాం. ఈ ఆకలి ...

నన్ను పడమంటున్నావు. చూడు నువ్వెంత నిర్దయుడివో" అన్నాను.

"కో పం వద్దురా జయా! ఆకలి ఇంకా పెరిగిపోతుంది. అన్నట్లు మన టింకూ గాడి బర్త్‌డేకి పిలవడానికి, మనం లాస్ట్ ఇయర్ ఇక్కడి దాకా వచ్చి పిలిచినట్లున్నాం కదూ ఎవర మీ ఫామిలీ ఫ్రెండ్స్‌ని. ఉండు వాళ్ళ అడ్రెస్ కూడ వుండాలి నా దగ్గర" డిజిటల్ డైరీలోంచి కిట్టమ్మత్తయ్య వాళ్ళ అడ్రెస్ సాధించాడు.

కిట్టమ్మత్తయ్య అసలు పేరు క్రిష్ణవేణి. అయినా ఏందో చిన్నప్పటి నుండీ కిట్టమ్మత్తయ్య అనే పిలిచే వాళ్ళం. వాళ్ళూ, మేమూ ఒకే ఇంట్లో ప్రక్క, ప్రక్క పోర్షన్స్‌లో అద్దెకున్నాం పదిహేనేళ్ళపాటు. ఆవిడకి ఇద్దరు అబ్బాయిలు. పెద్దవాడు వాసు, నేనూ ఒకే ఈడు. కలిసి ఆడుకునేవాళ్ళం. కాకపోతే వాడు పదో తరగతి నుండే ప్రతి క్లాసూ రెండేళ్ళు చొప్పున చదవడంతో నాకన్నా మూడేళ్ళ తర్వాత డిగ్రీ పుచ్చుకున్నాడు. ఇక అమ్మా, అత్తయ్యా గొప్ప ఫ్రెండ్సు. ఇంటి ఖర్చుకని ఇచ్చిన డబ్బుల్లో, కొంత దాచేసి చీటీలు వెయ్యడం, మగవాళ్ళకి తెలీకుండా మ్యాట్నీ సినిమాలకి వెళ్ళడం, ఆ విషయం నాన్నకు తెలీకుండా వుండటం కోసం మాకు పావలా, అర్ధా డేప్స్ ఇవ్వడం లాంటి పనుల్ని కలిసికట్టుగా చేస్తూ, ఇప్పుడు అత్తయ్యా వాళ్ళు ఇల్లు కట్టుకుని ఇంత దూరం వచ్చినా ఇంకా ఫ్రెండ్‌షిప్ కంటిన్యూ చేస్తున్నారు. ఇదిగో, ఇప్పుడు వాళ్ళ ఇల్లు గుర్తొచ్చింది ఈ మహానుభావుడికి.

"ఏమిటే జయా! ఈవేళప్పుడు?" ఆశ్చర్యపడా ల్సింది పోయి. నిర్లిప్తంగా అన్న కిట్టమ్మత్తయ్యని చూసి నాకు వింత అనిపించింది. ఓసారి తేరిపార చూశాను ...ి పంక. ఆవిడ కళ్ళు ఎర్రబారి వున్నాయి. బాగా ... ముఖం కూడా ఉబ్బిపోయి ఉంది. ప్రక్క గదిలో నించి టీవీ మోగుతోంది.

వీళ్ళెప్పుడు వెళ్తారా అన్నట్లు ముఖం పెట్టి నిల్చున్న అత్తయ్యని చూస్తే, ఈవిడ మా కిట్టమ్మత్తయ్యేనా అని పించింది నాకు.

"ఏంటి అత్తయ్యా? మావయ్యగారు కులాసానా! ఆరోగ్యం అదీ బాగానే వుంది కదా!"

"ఆ..బాగానే వున్నాం. ఆయనా వాసూ ఆఫీసులకి వెళ్ళారు. చిన్నాడు కాలేజీకి వెళ్ళాడు"

"మీరేంటి ఆంటీ అలా వున్నారు? అదోలా వున్నారే!" అడిగాడు సుధ.

"జీవితం అన్నాక ఒడిదుడుకులు తప్పవు బాబూ! ఒక కష్టం, వెనుక సుఖం. సుఖం వెంబడే కష్టం. రంగులరాట్నంలాంటి ఈ జీవితంలో పాత్రలన్నీ గిర్రున తిరుగుతూ వుంటాయి. ఎక్కడ ఏ పాత్ర ముగిసిపోతుందో ఎవరు చెప్పగలరు? హు! టైమయిపోతోంది. జయా! మీరు కాసేపు కూర్చోండే. ఒక్క అరగంట. తర్వాత మళ్ళీ పావు గంట సేపు బ్రేక్ వుంటుంది మీతో మాట్లాడడానికి. ఏమనుకోవద్దు నాయనా" అత్తయ్య అన్న ఆ భారీ డైలాగులో ఒక్క అక్షరం కూడా నాకు బోధ పళ్ళేదు. అయినా సరే ఆకలి నిగ్గెరగదు కాబట్టి ప్రక్కనున్న టి.వి. గదిలోకి వెళ్తున్న ఆవిణ్ణి చెయ్యి పుచ్చుకుని ఆపి,

"అత్తయ్యా! మేం ఈ పూట మీ ఇంట్లోనే భోజనం" అని చెప్పేశాను.

"అయ్యయ్యో! అడగడం మర్చేపోయాను. ఎలాగూ రాత్రికి కూడా కలిపి వండేశాను. వంటింట్లోనే వున్నాయి అన్నీ, పెట్టుకుని తినండే. ఇదిగో బాబూ సుధాకరూ! నువ్వు కూడా ఏమీ ముఖమాటం లేకుండా భోంచెయ్యి" మాతో అని టి.వి.గదిలోకి వెళ్ళిపోయింది.

"ఛ! ఇంత అమర్యాస్థులనుకోలేదు. తిండికి గతి లేక వచ్చామా! మనం పెట్టుకుని తినాలిట. పద పోదాం. పెద్ద గొప్పగా చెప్తావు మా అత్తయ్య, మా అత్తయ్య అంటూ"

"దీనికి బలమైన కారణమేదో వుండే వుంటుంది సుధా. అత్తయ్య అట్లాంటి కాదు. నువ్వు వూరికే ఫీలవకుండా భోజనానికి రా"

★ ★ ★

"ఊ! ఇప్పుడు చెప్పు అత్తయ్యా! ఇందాక ఏవిటేవిటో అన్నావు. మాకే అర్థం కాలా. ఏవిటి ప్రాబ్లెం?" భోంచేసి వచ్చాక అడిగాను కిట్టమ్మత్తయ్యని.

"ఏముందే? ఏమీ లేదు" సిగ్గుపడింది.

"కాదు, ఏదో వుంది. వాసుగాడు విసిగిస్తున్నాడా లేకపోతే మావయ్యగారికీ, నీకూ ఏదైనా మాటామాటా లాంటిది ఏవైనా.."

"ఏమీ లేదంటే వదిలెయ్యరాదా! ఎందుకలా పట్టుకుని వదలవు జిడ్డులా" విసుక్కున్నాడు సుధాకర్.

"అబ్బే! ఏమీ లేదయ్యా! దాన్నేం అనకు" అని "ఏమీ లేదే అమ్మాయ్. సీరియల్‌లో ఇందాక గొప్ప ట్రాజెడీ సీన్ నడుస్తోంది. మధ్యలో లేచివచ్చేసరికి ఆ సీన్ ... పలన నీకలా అనిపించింది అంతే" మళ్ళీ సిగ్గుపడింది.



అత్తయ్య.

"ఏం సీరియల్ అత్తయ్యా అది"

"వింతరాగాలు-కొత్తరోగా అని వస్తోందిలే. దాంట్లో హీరో, హీరోయిన్ని మర్చిపో షు. మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడు. పాపం ఆ పిల్ల పక్క కడుపుతో వుండి మొగుడ్ని, తిరిగి తనవాణ్ణి సుకోటానికి ఎన్ని కష్టాలు పడుతుందో! అసలూ, ఈ వ గాళ్ళందరూ ఇంతేనమ్మా. స్త్రీ హృదయాన్ని అర్థం చేస కోరూ" మొదలుపెట్టింది అత్తయ్య.

ఈలోగా రెండో సీరియల్ తాలూకు టైటిల్ సాంగ్ విన్పించేసరికి,

"అమ్మాయ్! జస్ట్ ఇంకో రగంట కూచోండే, బ్రేక్ రాగానే కలుస్తా, లేకపోతే, పీ మా రండి చూద్దురుగాని 'అక్కమొగుడే-సొంతమొగు ' సీరియల్ వస్తోంది"

"అమ్మో! వద్దులెండి అ పీ, ఆ సీరియల్ నేను నిక్కర్లు వేసుకునే వయసు చీ సా..గుతోంది. మాకు ఏదో ఓ ఇల్లు కట్టుకుని సుఖ గా బతుకుదాం అన్న ఆశ వుంది. అందుకే సీరియల్స్ ాడం" అని

"ఇక పోదాం. లే జయా" స్పుడే గేటు దాకా పారిపోయాడు సుధ.

"ఈయనదంతా అదోరకం మెంటాలిటీ. ఏం అనుకోకు అత్తయ్యా. సీరియల్ కాకుండా ఏ న్యూస్ టైంలోనో ఫోన్ చేసి మాట్లా తాను. మావయ్యగారినీ, వాసునీ అడిగానని చెప్పు. వ ం అత్తయ్యా" అంటూ నేనూ లేచాను.

★ ★ ★

"ఇన్నాళ్ళకి అత్తయ్యకి రెస్ట్ ఇస్తున్నావన్నమాట. ఎనీహౌ కంగ్రాట్స్" అన్నాను కిట్టమ్మత్తయ్య కొడుకు వాసు ఇచ్చిన పెళ్ళి శుభలేఖ అందుకుంటూ. వధూవరుల ఫోటోలు కూడా ప్రింటు చేయించారు. దానిమీద.

"థాంక్యూ జయా! అయినా అమ్మకి పాపం రెస్ట్ తీసుకునే టైం ఎక్కడ? సీరియల్స్‌తో మునిగి తేలుతూంటే" నవ్వాడు వాసు.

కాఫీ కప్పు తెచ్చిచ్చే టైంకి సుధాకర్ కూడా ఇంటికి వచ్చేశాడు. కార్డు మీది ఫోటోలు చూసి,

"మీ సెలక్షన్ బాగుందండీ వాసూగారూ. కానీ పేరే చాలా కొత్తగా వుంది నేత్రావతి. యూనిక్ నేమ్"

"అవునండీ! అసలు ఆ కళ్ళు చూసాకనే నేను ఠక్కున ఓ.కె. అనేశాను. తను చాలా ఆక్టివ్ కూడా. పెళ్ళిచూపులప్పుడు ఏమైందో తెలుసా జయా! నేనుగానీ, అమ్మకానీ ఏమీ అడగకుండానే, ఆ అమ్మాయే నా డిటెయిల్స్ అన్నీ అడిగేసింది. పైగా తనంతట తనే ఓ పాట పాడనా, అని అడిగి మరీ పాడేసింది."

"హమ్మో! ఇక నీ చెవులు పట్టి ఆడించేయటం గ్యారంటీ. ఇంతకీ ఏ పాట పాడింది?"

"అదేదోనోయ్! తూనీగా, తూనీగ ఎందాక పరిగెడతావు అనో ఏదో" వాసూ ఒఠ్ఠి సత్తెకాలపు మనిషి. సినిమాలు కూడా చూడడు.

"ఐసీ. సో, మీరు పారిపోకుండా ముందే కాళ్ళకి చెయిన్స్ వేసేసిందన్నమాట. వెరీ గుడ్" పకపకా నవ్వాడు సుధ.

పద్మలతా జయరాం

★ ★ ★

"ఇదిగో తను మా జయ, వాళ్ళాయన సుధ" ...న్‌లో మా ఇద్దర్నీ పరిచయం చేశాడు వాసు.

"వావ్! వాట్ ఎ వండర్‌ఫుల్ పెయిర్ ఆఫ్ ... 'జయసుధ'. రియల్లీ అయామ్ గ్లాడ్ టు మీట్ ... సుధాకర్ చేతుల్ని ఊపేస్తూ, తను ఊగిపోతూ ... ఎగ్జయిట్ అయిపోతున్న నేత్రావతిని చూస్తుంటే ... గుండె ఝల్లు మంది. అసలు అంత ఉద్రేకపడిపో...నదేముందో నాకు అర్థం కాలేదు.

"నేను, వాసూ ఫ్రెండ్స్‌మి. అదే బాల్య స్నేహితుల అన్నమాట" నెమ్మదిగా సుధాకర్ చేతిని విడిపించి ... చేతికి నా చెయ్యి అందించాను.

"ఈజిట్! అయితే వాసు గురించి ఏది తెలుసుకోవాలన్నా ఐ షుడ్ అప్రోచ్ యూ అన్నమాట" వాసూ ... మీదపడిపోతూ నన్ను ఉద్దేశించి అంది నేత్రావతి.

ఇంక అక్కడుండటం అంత క్షేమకరం కాదని ... మీది నుంచి దిగి వచ్చేశాం.

'అమ్మో! అంత ఆక్టివ్‌నెస్‌ని ఈ వాసూగాడు ఎలా ...స్తాడురా బాబూ' అనిపించింది నాకు. చిన్నా, ... ముసలీ, ముతకా ఎవరు గ్రీట్ చేసినా ఈ పిల్ల ... నవ్వటం, చేతులూపుతూ ఆక్షన్ చేసేయటం ... లేస్తూ హావభావాలు ఒలకబొయ్యటం గమనిస్తుంటే ఇదంతా నాచురలేనా అని నాకు డౌట్. ఆ మాటే సుధతో అంటే,

"భరించేవాడినే భర్త అన్నారు. పాపం ఆ ... తిప్పలు ఎలా వుంటాయో వాళ్ళిళ్ళకి దగ్గరలోనే ... మనం కూడా షిఫ్ట్ అయ్యేది. వీలైనప్పుడల్లా లైవ్ ...

స్టైలా చూడచ్చు" అన్నాడు.

* * *

"ఎలావుంది వాసూ. మా ఇల్లు ఇంకా సగం వర్క్ మిగిలే వుంది అనుకో. ప్లాన్ బాగుందా" కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది చూడ్డానికి వచ్చాడు వాసు.

"మీ ప్లానేంలే జయా ఎక్సలెంట్‌గా వుంది. నా ప్లానే అట్టర్‌ఫ్లాప్ అయింది" విషాదంగా అన్నాడు.

"అదేం"

"చెప్తే సరిపోదు. చూస్తేనే బాగుంటుంది. నాతోపాటు మా ఇంటికెళ్దాం రారాదూ. ఒక్క అరగంటలో వచ్చేద్దాం"

వాసు స్కూటరెక్కి కిట్టమ్మత్తయ్య వాళ్ళ ఇంటికి వెళ్ళాను. గుమ్మంలోకి అడుగుపెట్టగానే హోరున మోత.

"అయ్యో! అత్తయ్యా! నేనేం తప్పు చెయ్యలేదు. నన్ను నమ్మండి. ప్లీజ్ నన్ను నమ్మండి. నాదీ, వినోద్‌ది అన్నా చెల్లీ సంబంధం. ఏమండీ మీరయినా చెప్పండీ. అయ్యో నేనేం చేసేదీ? ఎక్కడికి వెళ్ళేదీ" ఏడుస్తూ మొత్తుకుంటూ ఆక్రోశం వినబడింది.

కోపంగా చూశాను వాసు వంక.

అంతకన్నా దీనంగా చూసాడు వాసు నా వైపు.


చూపులతో లాభం లేదని కడిగేశాను వాసుని- "నిన్న కాక మొన్న కాపురానికి వచ్చిన పిల్లని అనుమానించి ఇన్ని ఆరళ్ళు పెడతారా. హు! ఇంత మేక వన్నె పులులన్నమాట నువ్వూ అత్తయ్యా. ఛీ" ఇంకా ఏదేదో అనబోతున్న నన్ను ఆపి,

వాళ్ళ గది వైపు నడిచాడు వాసు, నన్నూ తనతోపాటు రమ్మని సైగ చేసి.

అక్కడ నేత్రావతి నేత్రాల్ని విశాలంగా విప్పార్చి జనాలని ఇంటర్వ్యూ చేస్తున్న అంకర్ని ఆవిడలాగే తను కూడా ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ తనలో తను నవ్వుకుంటూ, త్రుళ్ళుకుంటూ ఊగిపోతోంది.

"హాయ్! మేం తెలుసుగా 'అదేదో టీవీ ఛానల్ నించీ వస్తున్నాం. చెప్పండి. మీకు మీ బ్యూటీ ఫస్ట్ సెటప్పా, సెకండ్ సెటప్పా? ఫర్వాలేదు అలా ఏం అనుకోరు. కదండీ. హి హి హి హాయ్! తాతగారూ! మీరు ఈ ఏజ్‌లో కూడా ఇంత స్టైయిల్‌గా వున్నారు. బోబో! బోబో! సీక్రెట్స్ క్యా హై? హాయ్! అప్పలమ్మగారూ! వండర్‌ఫుల్! మీరు ఆవకాయ పెట్టటం ఎవరి దగ్గిర నేర్చుకున్నారు? (కొంచెం రుచి చూసి) వావ్ టేస్టీ టేస్టీ, స్పైసీ స్పైసీ. అసలు మీరు ఏదైనా క్యాటరింగ్ డిప్లొమా చేశారా! ప్లీజ్ చెప్పండి" ఈ విధంగా అంకర్ ఆడాళ్ళతో మగాళ్ళతో చెడుగుడు ఆడుతూ. ఎగురుతూ దూకుతూ అనవసరంగా నవ్వుతూ తెగ గోల చేసేస్తుంటే రెప్ప వెయ్యకుండా గదిలోకి ఎవరో వచ్చారే అన్న స్పృహ లేకుండా టి.వి. చూస్తోంది నేత్రావతి.

"తీరింది తల్లీ మీ వెలుగు చూస్తే. ఆవిడ అక్కడ ఆవిడ. ఇది ఇల్లు కాదు టూరింగ్ టాకీస్. అప్పుడు మీకు హాబీస్ ఏవిటి అని అడిగితే, 'టీవీ చూస్తాను అంతకంటే ఇంకేం లేవు' అని చెప్తే పర్లేదులే అనుకున్నాను. అంతేకానీ టి.వి. చూసీ చూసీ, ఆ పిల్ల కళ్ళు అంత పెద్ద సైజులోకి మారిపోయాయి అనుకోలేదు. ప్చ్! ఏవిటో నాకేం అర్థం కావట్లా" ఏడుపు ఒక్కటే తక్కువ వాసుకి.




"మరి వంట పని, ఇంటి పని"

"ఈ పని ఆవిడ చెయ్యాలని మా అమ్మా, నేనెందుకు చేయాలి అని మా ఆవిడా, ఇద్దరూ ఎవరికి వాళ్ళు టి.వి. ముందు కూచుంటారు, అందుకే నేనూ, నాన్నా పనులు షేర్ చేసుకున్నాం. చిన్నా చితకా పనులు కిట్టూ గాడు చూసుకుని కాలేజీకి వెళ్తున్నాడు" దీనంగా చెప్పాడు.

"ప్చ్! ఎంత కష్టం వచ్చింది. నాకు నిజంగా బోల్డు బాధగా వుంది. అయినా సీరియల్స్ అయితే రోజంతా ఏదో ఒక ఛానెల్‌లో వుంటూనే వుంటాయ్ కాని, ఈ పబ్లిక్‌తో ఇంటర్ ఆక్టివ్ ప్రోగ్రామ్స్ ఎప్పుడో ఓసారే కదా"

"సరేలే. మా నేత్ర గురించి చాలా తక్కువ అంచనా వేశావు. అన్ని ఛానల్స్‌లోనూ వుండే ప్రతి సినీబేస్డ్ ప్రోగ్రామూ ఏ ఒక్కటీ మిస్సవకుండా చూస్తుంది. ఏ పాటకి ఒరిజినల్ ట్రాక్ ఎవరు పాడారు, ఏ సినిమాలో ఏఏ మేకప్‌మెన్లు పనిచేశారూ లాంటి అందరికీ తెలియని విషయాలు కూడా తడుముకోకుండా చెప్పగలదు. సినిమాకి సంబంధించిన ఏ ఇన్ఫర్మేషన్ అయినా మా ఆవిడ మూవింగ్ ఎన్‌సైక్లోపెడియా అనుకో"

"ప్చ్! నాకు నీమీద బోలెడు జాలిగా వుంది వాసూ"

"నాకు మాత్రం ఈ కేబుల్ టివి వాళ్ళ మీద చచ్చేంత కసిగా వుంది"

"అలా కాదూ! మీ ఇద్దరూ ఓ చోట కూర్చుని ఈ ప్రాబ్లమ్ మీద డిస్కస్ చేసుకోవచ్చు కదా వాసూ!"

"సరే డిస్కషన్ సంగతి దేవుడెరుగు. మామూలు విషయాలు మాట్లాడ్డానికి కూడా నాకు అపాయింట్‌మెంట్ దొరకడం లేదు. ఏ 'యాడ్' వచ్చే టైంలోనే గబగబా రెండు ముక్కలు మాట్లాడేసి. మళ్ళీ టి.వి. దగ్గర కూర్చుంటుంది. గట్టిగా అందామా అంటే. ఆ పెద్ద పెద్ద కళ్ళల్లో నీళ్ళు చూడలేను జయా"

ఓ నిమిషం ఆలోచించాను, ఏం చెయ్యాలా, ఏం చేస్తే సమస్యకి పరిష్కారం దొరుకుతుందా అని.

నేను అనుకున్న ప్లాన్ చెప్పాను వివరంగా.

"ఓ.కె. ట్రై చేస్తాను" నీరసంగా అన్నాడు.

* * *

"ఏవిటి వాసూ! అంత సంతోషంగా కన్పిస్తున్నారు? ఏమైనా ప్రమోషనా!" అడిగాడు సుధ.

"అంతకన్నా ఎక్కువే! జయ పుణ్యమా అని మా ఆవిడ టి.వి. పిచ్చి కంట్రోల్ అయింది. మా అమ్మ కూడా కాస్త ఈ లోకంలోకి వచ్చింది. అయామ్ రియల్లీ థాంక్‌ఫుల్ టు యూ జయా" చేతిలో స్వీట్‌బాక్స్‌ని టింకూగాడి చేతిలో పెట్టి ఆనందంగా చెప్పాడు వాసు.

అర్థం కానట్లు చూస్తున్న సుధాకర్‌కి విషయం వివరంగా చెప్పకతప్పదనిపించింది వాసుకి.

"మీకు తెలుసు కదా నా ప్రాబ్లమ్. మా ఆవిడకి టి.వి.ప్రోగ్రామ్స్‌తో తెల్లారి, వాటితోనే పొద్దుగుంకుతుంది. అంత విపరీతమైన క్రేజ్ వున్న మనిషిని జయ పూర్తిగా మార్చేసింది"

"నువ్వుండు వాసూ! మా ట్యూబ్‌లైట్‌కి. డీటెయిల్డ్‌గా చెప్తే తప్ప వెలగదు" సుధా తలమీద ఓ మొట్టికాయ వేసి,

"ఏం లేదు, ఓ వారం రోజుల్నించీ వాసు ఇంటికి ఏ రాత్రి పదకొండింటికో రావడం, తెల్లారుతూనే వెళ్ళిపోవడం మొదలుపెట్టాడు. సాయంత్రం ఆరింటికల్లా ఠంచనుగా ఇంట్లో వుండే మనిషి, ఇలా ప్రొద్దస్తమానం బయట తిరగటంతో ఆ అమ్మాయికి నెమ్మదిగా గాభరా మొదలయింది. దానికితోడు, నేను వాళ్ళింటికి ఫోను చేసి గొంతు మార్చి 'వాసుదేవ్‌గారున్నారా!' అని అడగటం, వాసుతో గంటల తరబడి మాట్లాడ్డం మొదలుపెట్టాను. అంతేకాదు వాసు లేని టైంలో కూడా ఫోన్ చేసి అవతల ఆ నేత్ర ఫోన్ ఎత్తగానే వాసు కోసం అడగటం. తను నా డిటెయిల్స్ అడిగేసరికి ఫోన్ పెట్టెయ్యడం మొదలుపెట్టాను. అత్తయ్య కూడా నా గొంతు గుర్తుపట్టలేకపోయింది"

"పాపం! నేత్ర చాలా భయపడిపోయింది జయా! ఎవరా అమ్మాయి? ఎందుకు ఫోన్ చేస్తోంది అంటూ నా ప్రాణం తీసిందనుకో! నీ ఎంజాయ్‌మెంట్ నువ్వు చూసుకుంటున్నావు. నా దోవన నేను, నా లైఫ్ ఎంజాయ్ చేయదల్చుకున్నాను నా గాళ్‌ఫ్రెండ్‌తో అంటూ నేను ఎదురుతిరిగేసరికి, దెబ్బకి దారిలోకొచ్చింది. ఇప్పుడు టి.వి. వున్న రూంలోకి కూడా పోవడం లేదు. అమ్మకి ఏం చెప్పిందో ఏమో! అమ్మ కూడా ఎంచక్కా మాకు అన్నీ అమరుస్తోంది. నాన్న కూడా ఎంత హేపీగా వున్నారో" సంతోషంగా చెప్పాడు వాసు.